TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 107 | మంగళవారం10-12-2024 | పేజీలు : 5 | వెల :4/-

## చరిత్ర ఉన్నంత వరకు
# తెలంగాణ తల్లి నిలిచిపోవాలి
### - అసెంబ్లీలో రేవంత్ రెడ్డి

- తెలంగాణను ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అన్న రేవంత్
- 4 కోట్ల ప్రజల భావోద్వేగం తెలంగాణ తల్లి అని వ్యాఖ్య
- చాకలి ఐలమ్మ, సమ్మక్క సారలమ్మల స్ఫూర్తితో విగ్రహాన్ని రూపొందించామని వెల్లడి




**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి, కోట్లాది ప్రజల ఆంకాంక్షలను సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. మన దశాబ్దాల కలను నెరవేర్చిన గొప్ప నాయకురాలు సోనియా అని కితాబునిచ్చారు. సోనియా 78వ జన్మదినం సందర్భంగా ఆమెకు తెలంగాణ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినమని... 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి ప్రకటన వచ్చిందని ఆయన చెప్పారు. నా తెలంగాణ... కోటి రతనాల వీణ అన్న దాశరథి మాటలు సత్యమని అన్నారు. ఏ జాతికైనా ఆ జాతి అస్తిత్వమే గుర్తింపు అని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ పోరాటంలో సకల జనులను ఏకం చేసింది తెలంగాణ తల్లి అని రేవంత్ అన్నారు. ప్రజలను నిరంతరం చైతన్యపరిచి, లక్ష్యసాధన వైపు నడిపిన తల్లి తెలంగాణ తల్లి అని చెప్పారు. తెలంగాణ తల్లికి గుర్తింపు లేదని... ప్రజాపోరాటాలకు ఊపిరి పోసిన మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ తల్లి అంటే కేవలం భావన మాత్రమే కాదని... 4 కోట్ల ప్రజల భావోద్వేగం అని రేవంత్ అన్నారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, చారిత్రక నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని విగ్రహానికి రూపకల్పన చేశామని తెలిపారు. చాకలి ఐలమ్మ, సమ్మక్క, సారలమ్మల స్ఫూర్తితో విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు.ప్రశాంత వదనంతో, సంప్రదాయ కట్టుబొట్టుతో విగ్రహాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గుండుపూసలు, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో విగ్రహాన్ని తయారు చేశామని చెప్పారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు తల్లి చేతిలో కనిపించేలా చేశామని చెప్పారు. పీఠంలోని నీలి రంగు... గోదావరి, కృష్ణమ్మల గుర్తులని అన్నారు. చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలని ఆకాంక్షించారు. చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. తెలంగాణ తల్లికి ఇప్పటి వరకు అధికారిక గుర్తింపు లేదని చెప్పారు. తెలంగాణ తల్లి అంటే భావన కాదని.. నాలుగు కోట్ల ప్రజల భావోద్వేగమని అన్నారు. అలాంటి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సచివాలయంలో జరుపుకోబోతున్నా మన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం తెలంగాణ తల్లి అని సీఎం రేవంత్ అన్నారు. "సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేస్తాం.. కేసీఆర్, కిషన్ రెడ్డి, అసదుద్దీన్ సహా కమ్యూనిస్ట్ నేతలకు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది. రాజకీయాలను పక్కన పెట్టి అందరూ విగ్రహావిష్కరణకు రావాలి" అని సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు నిరాధారమని సీఎం రేవంత్ రెడ్డి ఖండించారు.

తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు గౌరవం చాటడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం చెప్పారు.

తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు కీలక సూచనలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి వేరు దేవత వేరు అని, ఏ తల్లికి కిరీటం ఉండదని స్పష్టం చేశారు. దేవతలకు

మిగతా 2లో



## టీ షర్ట్స్ ధరించి అసెంబ్లీకి కేటీఆర్‌తో సహా బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్ట్

**హైదరాబాద్ :** టీ షర్ట్స్ ధరించి అసెంబ్లీ వస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. టీ షర్ట్స్‌ధరించడంతో అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులకు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వాగ్వాదం చోటుచేసుకుంది. అలర్ట్ అయిన పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అదుపులో తీసుకున్నారు. కేటీఆర్ తో సహా బీఆర్ఎస్ కు చెందిన ఎంఎల్ఏ లను అరెస్ట్ చేశారు.

కాగా, అసెంబ్లీ గేటు వద్ద టీ షర్ట్స్ ధరించి రావద్దంటూ అడ్డుకున్నారు. ఎందుకు రాకూడదంటూ బీఆర్ఎస్ నేతలు వాదించారు. దీంతో అసెంబ్లీ గేటు వద్ద ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. కాగా, ఉదయం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్ పార్కు దగ్గర నివాళులు అర్పించిన అనంతరం అక్కడ నుంచి అసెంబ్లీ సమావేశాలకు బయలు దేరారు. ఆదాని, రేవంత్ భాయి భాయి అంటూ టీ షర్టులతో గన్ పార్క్ నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ గేటు వద్దకు చేరుకున్నారు. ఢిల్లీలో అదానితో కుస్తీ గల్లీలో దోస్తీ అంటూ నినాదాలు

మిగతా 2లో



## ఢిల్లీలో 40కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపు.. విద్యార్థులను వెనక్కి పంపిన యాజమాన్యాలు

- ఆర్‌కే పురంలోని డీపీఎస్, పశ్చిమ విహార్‌లోని జీడీ గోయెంకా స్కూళ్లకు బాంబు బెదిరింపు
- గుర్తు తెలియని వ్యక్తుల నుంచి రెండు స్కూళ్లకు బాంబు బెదిరింపు మెయిల్
- పాఠశాలల్లో డాగ్ స్క్వాడ్, బాంబు డిటెక్షన్ బృందాలు, స్థానిక పోలీసుల సోదాలు

**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని 40కి పైగా పాఠశాలలకు సోమవారం ఉదయం బాంబు బెదిరింపు రావడం కలకలం సృష్టించింది. ఆర్‌కే పురంలోని డీపీఎస్, పశ్చిమ విహార్‌లోని జీడీ గోయెంకా స్కూళ్లకు సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు వచ్చింది. ఈమెయిల్ ద్వారా బెదిరింపు వచ్చినట్లు సమాచారం. దాంతో ఆ పాఠశాలల సిబ్బంది విద్యార్థులను ఇంటికి పంపించి పోలీసులకు సమాచారం అందించారు.ఎన్‌డీటీవీ కథనం ప్రకారం.. ఆదివారం రాత్రి 11.38 గంటల సమయంలో స్కూళ్లకు ఈ ఈమెయిల్ వచ్చింది. బాంబు చాలా చిన్నవని, వాటిని రహస్య ప్రదేశాల్లో పెట్టినట్లు ఆగంతకులు పేర్కొన్నారు. బాంబులు పేలకుండా నిర్వీర్యం చేయాలంటే 30వేల డాలర్లు డిమాండ్ చేసినట్లు ఆ ఈమెయిల్‌లో ఉందట. ఢిల్లీ అగ్నిమాపక శాఖకు ఉదయం 6:15 గంటలకు జీడీ గోయెంకా స్కూల్ నుంచి మొదటి కాల్ వెళ్లింది. ఆ తర్వాత 7:06 గంటలకు డీపీఎస్ స్కూల్ నుంచి మరొక కాల్ వచ్చిందని సంబంధిత అధికారులు తెలిపారు. దాంతో అగ్నిమాపక

మిగతా 2లో

## తెలంగాణ తల్లి స్వరూపం మార్చకుండా చట్టం చేస్తాం : డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్ :** భవిష్యత్‌లో ఏ ప్రభుత్వం వచ్చినా మార్చకుండా ఉండేలా చూస్తామని శాసనమండలిలో డిప్యూటీ సీఎ భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ తల్లి స్వరూపం అనేక రూపాల్లో ఉన్నాయని అన్నారు. తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని రూపకల్పన చేసి సచివాలయం సాక్షిగా ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని చారిత్రక, సంస్కృతికి అద్దం పడుతూ.. కంటే, హారంతో, కాళ్ళకు మెట్టెలతో, పచ్చని చీరతో, మన పంటలకు చిహ్నంగా రూపొందించామన్నారు. తెలంగాణ తల్లికి వాడిన వర్ణాలకు కూడా ప్రత్యేకత ఉందని భట్టి అన్నారు. తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేందుకు టీజీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని భట్టి తెలిపారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. ప్రతి ఏడాది 9వ తేదీని తెలంగాణ తల్లి ఆవిష్కరణ దినోత్సవంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్ పేరు మార్పును కూడా పరిశీలిస్తామని అన్నారు.

## టీ షర్టులతో లొల్లి కెసిఆర్‌మీ పిల్లలకు మర్యాద నేర్పించు : మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్ :** కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. .అసెంబ్లీ శీతకాల సమావేశాలలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ రోజున ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని ఆరోపించారు మంత్రి కోమటిరెడ్డి. "కేసీఆర్.. మీ పిల్లలకు మర్యాద నేర్పించు. రోడ్లమీద టీ షర్టులతో లొల్లి పెడుతున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ బయట పిచ్చి వేషాలు వేస్తున్నారని.. తెలంగాణ తల్లి విగ్రహం ప్రారంభం కార్యక్రమంలో ప్రతిపక్షాలు తమ పాత్ర పోషించాలన్నారు. ఈరోజు తెలంగాణ ప్రకటించిన సోనియమ్మకు శుభాకాంక్షలు తెలిపాల్సింది పోయి.. బయట నినాదాలు చేయడం సరైంది కాదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో అసలు తెలంగాణ పదమే లేదని మంత్రి అన్నారు.తెలంగాణ తల్లి అంటే దేవతలా కాదు- మన ఇంట్లో

మిగతా 2లో



## నిష్పక్షపాతంగా ప్రజలకు పోలీస్ సేవలు..
# హోంమంత్రి అనిత

- ఏకపక్షంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు..
- కూటమి ప్రభుత్వంలో చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్న వైసిపి..
- విజయసాయి రెడ్డిపై తప్పకుండా కేసు నమోదు చేస్తాం..
- జైల్లో అధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతుంది..
- విజయవాడ సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ..

2లో

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16 వరకు వాయిదా



2లో

- తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై సీఎం ప్రకటన
- విగ్రహావిష్కరణకు అందరూ రావాలని సభ్యులకు ఆహ్వానం

## చంద్రబాబు, పవన్‌కు థ్యాంక్స్ చెప్పిన బొత్స



2లో



2

### తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు: రేవంత్ రెడ్డిపై
# కవిత ఆగ్రహం

- తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతోందన్న కవిత
- బతుకమ్మను మాయం చేయడం విడ్డూరమన్న కవిత
- తెలంగాణ తల్లికి నివాళులర్పించే అర్హత సీఎంకు లేదని వ్యాఖ్య

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
మంగళవారం 10 డిసెంబర్ 2024

# టీ షర్టులతో లొల్లి కెసిఆర్‌మీ పిల్లలకు మర్యాద నేర్పించు : మంత్రి కోమటిరెడ్డి

అమ్మలా ఉండాలని తెలిపారు. తెలంగాణ తల్లి రూపంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. తెలంగాణ రాదనుకున్న సమయంలో నాలుగుకోట్లు మంది ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తల్లి సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవతకు శుభాకాంక్షలు తెలిపారు.ఈరోజు చరిత్రలో నిలిచి పోయిన రోజు అన్నారు. మా ముద్దు బిడ్డ శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తాలో కాల్చుకుని జై తెలంగాణ అనే నినాదంతో నాలుగు రోజులు మృత్యువుతో పోరాటం చేసి మృతి చెందాడని అసెంబ్లీలో గుర్తు చేసుకున్నారు.ఇవాళ చరిత్రలో నిలిచిపోయే రోజు.. మన ఆస్తిత్వనికి ప్రతికలైన వ్యవసాయం చేసుకునే తల్లిని ఇవ్వాల తెలంగాణ తల్లి రూపంలో గౌరవించుకునే సందర్భం అని మంత్రి అన్నారు. నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం అందుకే 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశా అన్నారు. 3 సంవత్సరాలు మంత్రి పదవిని అనుభవించే అవకాశం ఉన్న రాజీనామా చేసిన తర్వాత మళ్ళీ అటు వైపు చూడలే అన్నారు. మిలియన్ మార్చ్ లో రబ్బర్ బుల్లెట్స్ తగిలినా వెనక్కి తగ్గలేదన్నారు.ఇన్ని చేసిన తర్వాత కూడా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాదు.. మన తల్లిలాంటి తల్లి లేకుండా కిరీటాలతో, వజ్ర వైడుర్యాలతో ఉన్న తల్లిని తీస్తారా అని కామెంట్స్ బాధాకరం అన్నారు. తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగో, మన పల్లెటూరి తల్లిలాగో ఉంటుందని భావిస్తే.. ఇదేంటి ఇలా ఉందనిపించిందన్నారు. మన పోరాటాలు, ఉద్యమాలు, శ్రమజీవులకు ప్రతీకలైన వ్యవసాయం చేసుకునే మన తల్లిలాగ ఉండాలని ఇవ్వాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లిని ఆవిష్కరించిందని తెలిపారు.తెలంగాణ అంటే ఆత్మగౌరవం, స్వేచ్ఛా, చైతన్యం.. కానీ, గత పదేండ్లలో జరిగిన సంఘటనలు మనకు మాయని మచ్చల్లా వెంటాడుతున్నయన్నారు. అందుకే, ఇప్పుడు తెలంగాణ అస్థిత్వాన్ని సరైన స్థానంలో నిలబెట్టాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు.

ఈ క్రమంలోనే మన అస్థిత్వానికి ప్రతీకలు, నిజాయితీకి నిలువుటద్దాలు, కష్టానికి ప్రతిరూపాలైన వ్యవసాయం చేసుకునే స్త్రీమూర్తిని.. పోలిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించామన్నారు. తెలంగాణ తల్లి నమూన విడుదల చేయగానే.. తలపై కిరీటం లేదు, మెడలో నెక్లెస్ లేదు, వంటికి పట్టుచీర లేదు.. తెలంగాణ అస్థిత్వాన్ని ఆగం చేస్తున్నరని కొందరు కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు.మన తల్లికి కిరటం లేదు.. మన తల్లికి మెడలో నెక్లెస్ లేదు.. అచ్చ తెలంగాణ మహిళను పోలి ఉంటే ఆస్తిత్వం దెబ్బతిందా? అని ప్రశ్నించారు. కిరీటం లేదని అమ్మను అమ్మ కాదంటమా? ఇదెక్కడి వాదన అని అసెంబ్లీలో కోమటి రెడ్డి మండిపడ్డారు. మంత్రిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకునిగా నేను వాళ్లకు ఒక మాట చెప్పదల్చుకున్న అన్నారు. రాజకీయ ఎదుగుదల కోసం తెలంగాణ పేరు తొలగించుకునే అవకాశవాద పార్టీ కాదు కాంగ్రెస్ అన్నారు. రాజకీయాల కోసం తెలంగాణను తీసేసి బీఆర్ఎస్ అని పెట్టుకున్నవాళ్లకి తెలంగాణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ పేరుకు ముందు తెలంగాణ అని రాసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. సోనియాగాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

ఈ విషయాన్ని శాసన సభలో మాజీ సీఎం, ప్రతిపక్ష నేత కెసిఆర్ స్వయంగా ప్రకటించారని మంత్రి గుర్తు చేశారు. సోమవారం రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డిసెంబర్ 9వ తేదీ.. తెలంగాణ ప్రకటించిన రోజు.. నాలుగు కోట్ల ప్రజల కోరిక తీరిన రోజు అని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. గత పదేళ్లలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏమీ రాలేదని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు. ప్రస్తుతం సభలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణపై చర్చ జరుగుతోంది. కాగా, ఇవాళ సాయంత్రం రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు.

# నిష్పక్షపాతంగా ప్రజలకు పోలీస్ సేవలు.. హోంమంత్రి అనిత



**విజయవాడ :** నిష్పక్షపాతంగా ప్రజలందరికీ పోలీసు సేవలు అందించాలని, ఎక్కడైనా, ఎప్పుడైనా, ఏకపక్షంగా పోలీసులు వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో చిచ్చుపెట్టేందుకు వైసీపీ నేతలు తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే విజయ్ సాయిరెడ్డిపై తప్పకుండా కేసు నమోదు చేస్తామన్న ఆమె, జైళ్ల శాఖ అధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతుందన్నారు. విజయవాడలోని గాంధీ నగర్ లో ఉన్న సబ్ జైలును సోమవారం హోంమంత్రి అనిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ జైలు పరిసరాలు అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె అక్కడ అందుబాటులో ఉన్న రికార్డులను కూడా పరిశీలించారు. సబ్ జైల్లో ఉన్న అధికారులతో మాట్లాడిన ఆమె ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలు, మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హోంమంత్రి అనిత విలేకరులతో మాట్లాడుతూ%ా% సబ్ జైలులో వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి ఆకస్మికంగా రావడం జరిగిందన్నారు. జైలులో మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇటీవల జైలులో అధికారులపై వస్తున్న ఆరోపణలపై జైలు రికార్డులు పూర్తిస్థాయిలో తనిఖీ చేశామన్న ఆమె అధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతోందన్నారు. రెండు రోజుల్లో నివేదిక వస్తుందని, నివేదికల ఆధారంగా త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ విజయసాయిరెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని తప్పు చేసిన ప్రతి ఒక్కరికీ శిక్ష తప్పదన్నారు. కాకినాడ పోర్టు కేసులో దర్యాప్తు వేగంగా జరుగుతోందని, వైసీపీ నేతలు గత ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు. రాష్ట్ర సంపదను జగన్ అండ్ కో పూర్తిగా దోచుకుందని ఆరోపించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి మాట్లాడే స్థాయి విజయసాయిరెడ్డిది కాదని, ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని విజయసాయిరెడ్డిపై తప్పకుండా కేసులు నమోదు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం మధ్య చిచ్చు పెట్టడమే లక్ష్యంగా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని, వస్తున్న ఆరోపణలపై సమాధానం చెప్పాలి తప్ప వ్యక్తిగత విమర్శలు చేయడం మంచిదికాదన్నారు. అధికారులను బెదిరించి వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని, పార్టీలకు పోలీసులు తొత్తులుగా మారితే ఎప్పటికైనా చర్యలు తప్పవన్నారు. పోలీసులు ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందించాలని, పోలీసులు ఎక్కడైనా ఏకపక్షంగా వ్యవహరించారని తేలితే వారిపై చర్యలు తప్పవన్నారు.

# ఢిల్లీకి అందుబాటులో మరో అంతర్జాతీయ విమానాశ్రయం.. నేటి నుంచి ట్రయల్ రన్..

ఢిల్లీకి అందుబాటులో మరో అంతర్జాతీయ విమానాశ్రయం.. నేటి నుంచి ట్రయల్ రన్..



**న్యూఢిల్లీ:** పెరిగిన రద్దీ, పెరుగుతున్న డిమాండ్‌తో పాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఢిల్లీకి సమీపంలో నోయిడా శివార్లలో జేవర్ వద్ద అధునాతన హంగులు, సదుపాయాలతో మరో అంతర్జాతీయ విమానాశ్రయం "నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్" రెడీ అవుతోంది. %దేశ రాజధాని ఢిల్లీకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం అతి త్వరలో అందుబాటులోకి రానుంది. ఇప్పటికే ఢిల్లీ నగరంలో జీఎంఆర్- ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ (%+వీ=-×+×ూా%) ఉండగా.. ఇది దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయంగా మారింది. దీంతో పాటు రక్షణశాఖ పరిధిలో ఎయిర్‌బేస్‌లు ఉన్నప్పటికీ, వాటికి పూర్తిగా రక్షణ అవసరాలకు మాత్రమే వినియోగిస్తున్నారు. ఇప్పటికే పెరిగిన రద్దీ, పెరుగుతున్న డిమాండ్‌తో పాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఢిల్లీకి సమీపంలో నోయిడా శివార్లలో జేవర్ వద్ద అధునాతన హంగులు, సదుపాయాలతో మరో అంతర్జాతీయ విమానాశ్రయం "నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్') రెడీ అవుతోంది. మొత్తం 4 దశల్లో నిర్మించనున్న ఈ భారీ ప్రాజెక్టులో మొదటి దశ పూర్తయి కార్యాకలాపాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉంది. సరికొత్త ఈ విమానాశ్రయ నిర్మాణంలో మరో మైలురాయిని ఈరోజు చేరుకోనుంది. నేటి నుంచి విమానాల ల్యాడింగ్, టేకాఫ్ పరీక్షలను నిర్వహించి.. లోటుపాట్లను సరిదిద్దనున్నారు. తొలిసారిగా ఎయిర్‌పోర్ట్‌లో ఫ్లైట్ ట్రయల్స్ నిర్వహించనున్నారు. ట్రయల్ రన్‌లో భాగంగా చేపట్టే కార్యక్రమాలన్నీ విజయవంతంగా పూర్తయితే.. ఈ విమానాశ్రయం 2025 సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా విమానం ట్రయల్ కోసం నోయిడా విమానాశ్రయంలో ల్యాండింగ్ చేస్తారు. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి విమానం మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరే విమానం నిమిషాల వ్యవధిలో నోయిడా విమానాశ్రయానికి చేరుకుంటుంది. నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ అవసరమైన డేటాను రికార్డ్ చేయడానికి ఈ విమానం నోయిడా విమానాశ్రయం మీదుగా గంటన్నర పాటు గాల్లోనే ఎగురుతుంది. విమానాశ్రయం పూర్తిగా ప్రయాణికుల కోసం తెరవడానికి సిద్ధంగా ఉందో లేదో నిర్ధారించడంలో ఈ డేటా కీలక పాత్ర పోషిస్తుంది. నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయంలో నేటి నుంచి ప్రారంభమయ్యే విమాన ప్రయోగాలు డిసెంబర్ 15 వరకు కొనసాగుతాయి. ల్యాండింగ్, టేకాఫ్‌తో పాటు గ్రౌండ్ ఆపరేషన్లు అన్నింటినీ కూడా ఈ ట్రయల్ రన్ సమయంలో పరీక్షిస్తారు. రన్‌వే పనితీరు, ఎయిర్‌స్పేస్ కోఆర్డినేషన్, కమ్యూనికేషన్ ప్రోటోకాల్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వంటి సన్నాహాలను కూడా ట్రయల్ రన్ సమయంలో అంచనా వేస్తామని నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ తెలిపింది. ఈ ట్రయల్ తర్వాత సేకరించిన డేటా సమీక్ష కోసం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కి పంపిస్తారు. అన్నీ సవ్యంగా ఉన్నాయనుకుంటే కార్యకలాపాలు ప్రారంభించేందుకు అనుమతినిస్తుంది. రన్‌వే పనితీరు పరీక్ష: నోయిడా ఎయిర్‌పోర్ట్‌లో 3.9 కి.మీ పొడవైన రన్‌వేను నిర్మించారు. రన్ వే పొడవు, లైటింగ్ సిస్టమ్, ఉపరితల స్థితిని ట్రయల్ రన్‌లో భాగంగా పరీక్షిస్తారు. నావిగేటింగ్ సిస్టమ్ మూల్యాంకనం: ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ ప్రెసిషన్ అప్రోచ్ పాత్ ఇండికేటర్ సిస్టమ్‌ల ఖచ్చితత్వాన్ని తనిఖీ చేస్తుంది. కమ్యూనికేషన్ ప్రోటోకాల్ పరీక్ష: ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ , ఎయిర్‌క్రాఫ్ట్ మధ్య సమన్వయాన్ని నిర్ధారించడం కోసం పరీక్షలు నిర్వహిస్తారు. ఎమర్జెన్సీ సిమ్యులేషన్: ఇంజన్ వైఫల్యం లేదా ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో విమానాశ్రయంలో ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్స్ పనితీరు, సిబ్బంది స్పందించే వేగాన్ని ఈ పరీక్షలో నిర్ధారిస్తారు. విమానాశ్రయం విశేషాలునోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ ను జూరిచ్ ఇంటర్నేషనల్ ఏజీ అనుబంధ సంస్థ యమున ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ (నిర్మించి, అభివృద్ధి చేస్తోంది. 40 ఏళ్ల పాటు ఈ విమానాశ్రయాన్ని నిర్వహించేందుకు జూరిచ్ ఇంటర్నేషనల్ ఏజీ సంస్థ కాంట్రాక్ట్ పొందింది. మొదటి దశ పనులు ఇప్పటికే 85 శాతం పూర్తయ్యాయి. టర్మినల్ భవనం దాదాపు పూర్తికావొచ్చింది. ఇందులో అవసరమైన పరికరాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. మొత్తం 1,334 హెక్టార్ల విస్తీర్ణంలో అధునాతన హంగులతో నిర్మిస్తున్న ఈ విమానాశ్రయంలో 38 మీటర్ల ఎత్తైన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ) నిర్మాణం పూర్తి చేసుకుని కార్యకలాపాలకు పూర్తి సిద్ధంగా ఉంది. ఇందులో ఏర్పాటు చేసిన కమ్యూనికేషన్ వ్యవస్థల పనితీరును ట్రయల్ రన్‌లో భాగంగా పరీక్షించనున్నారు.

ఈ విమానాశ్రయం ఇప్పటికే 2024 అక్టోబర్ నెలలో ప్రెసిషన్ అప్రోచ్ పాత్ ఇండికేటర్ ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ పరీక్షలను విజయవంతంగా పూర్తిచేసుకుంది. పొగమంచు దట్టంగా ఉన్న సమయంలో విజిబిలిటీ క్షీణించినప్పుడు %×ూా, ్రూా×% వ్యవస్థలు విమానాన్ని సురక్షితంగా కిందికి దించడంలో సహకరిస్తాయి. నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నోడల్ ఆఫీసర్ శైలేంద్ర భాటియా మాట్లాడుతూ.. డిసెంబర్ 15లోపు ట్రయల్స్ పూర్తి చేయడం తమ లక్ష్యమని చెప్పారు. విమానాశ్రయం పూర్తి కార్యకలాపాలను ప్రారంభించడానికి ఏరోడ్రోమ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేస్తామని వెల్లడించారు. సీనియర్ అధికారి గోయల్‌తో పాటు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఉత్తరప్రదేశ్ పౌర విమానయాన శాఖ అధికారులు ట్రయల్ రన్ కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు.

ఈ ట్రయల్ తర్వాత ఆకాశ, ఇండిగో ఎయిర్‌లైన్స్ వంటి ఎయిర్‌లైన్ భాగస్వాములు కూడా తమ సొంత ట్రయల్స్ నిర్వహించుకోవచ్చని అధికారులు తెలిపారు. 1,334 హెక్టార్లలో విస్తరించిన ఈ విమానాశ్రయాన్ని నాలుగు దశల్లో రూ.29,650 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. 4వ దశ విమానాశ్రయం పూర్తయిన తర్వాత ఏడాదికి 7 కోట్ల మంది ప్రయాణికుల సామర్థ్యంతో పనిచేస్తుందని నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ క్రిస్టోఫ్ ష్నెల్‌మన్ తెలిపారు. రూ. 10,056 కోట్లతో మొదటి దశ పూర్తి చేసి, కార్యకలాపాలు ప్రారంభిస్తే ఏడాదికి 1.2 కోట్ల మంది ప్రయాణికుల సామర్థ్యంతో ఈ విమానాశ్రయం పనిచేయనుంది.

## చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలి: అసెంబ్లీలో రేవంత్ రెడ్డి

మాత్రమే కిరీటం ఉంటుందన్నారు. ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహం మాత్రమేనని, ఇది తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా? ఈ అంశాన్ని జనాలకు వివరించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సూచించారుతెలంగాణ తల్లి విగ్రహంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు నిరాధారమని సీఎం రేవంత్ రెడ్డి ఖండించారు. ప్రజల్లో అపోహలు కలిగించే ప్రయత్నాలను గట్టిగా తిప్పికొట్టాలి అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు గౌరవం చాటడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం చెప్పారు. ప్రజలు ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాన్ని అర్థం చేసుకుని, ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోకుండా రాష్ట్ర గౌరవాన్ని కాపాడాలని సీఎం ఎమ్మెల్యేలను కోరారు. ఇక తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించిన చర్చను సీఎం అసెంబ్లీ లో ప్రారంభించారు. తెలంగాణ తల్లి ఎలా ఉంటుందో సభ్యులకు వివరించారు.

## టీ షర్ట్స్ ధరించి అసెంబ్లీకి కేటీఆర్‌తో సహా బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్ట్

చేశారు. రేవంత్ రెడ్డికి ఎంత చెప్పినా వినడం లేదని, మాకు టీ షర్ట్స్ ఇచ్చి అసెంబ్లీలో నిరసన తెలియజేయమన్నారంటూ కేటీఆర్ చురకలంటించారు. తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది అంటూ నినాదాలు చేశారు. బతుకమ్మ తీసి చేయి గుర్తు పెట్టిందంటూ నినాదాలు చేశారు. అసెంబ్లీ గేటు వద్దకు బీఆర్ఎస్ నేతలు రాగానే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రికత్త వాతావరణం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు బీఆర్ఎస్ నేతలను అదుపులో తీసుకున్నారు.

## ఢిల్లీలో 40కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపు.. విద్యార్థులను వెనక్కి పంపిన యాజమాన్యాలు

అధికారులు, డాగ్ స్క్వాడ్, బాంబు డిటెక్షన్ బృందాలు, స్థానిక పోలీసులు పాఠశాలలకు చేరుకుని సోదాలు నిర్వహించారు. ఇప్పటి వరకు అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఇదిలాఉంటే.. అక్టోబర్‌లో రోహిణి ప్రశాంత్ విహార్‌లోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) పాఠశాల వెలుపల పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పేలుడు ధాటికి పాఠశాల గోడతో పాటు సమీపంలోని దుకాణాలు, వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటన జరిగిన తర్వాతి రోజు కూడా ఉదయం 11 గంటలకు అన్ని సీఆర్‌పీఎఫ్ పాఠశాలల్లో బాంబు పేలుడు జరుగుతుందని ఆయా పాఠశాలలకు బెదిరింపు ఇమెయిల్ వచ్చింది. దాంతో వెంటనే విచారణ ప్రారంభించిన పోలీసులు ఆ బెదిరింపు బూటకమని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు: రేవంత్ రెడ్డిపై కవిత ఆగ్రహం

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ దుశ్చర్యతో తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతోందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బతుకమ్మను మాయం చేయడం విడ్డూరమన్నారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వం బతుకమ్మను మాయం చేయడం ద్వారా తెలంగాణ ప్రత్యేకత లేకుండా చేశారన్నారు. తెలంగాణ తల్లికి నివాళులర్పించే అర్హత ముఖ్యమంత్రికి లేదన్నారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణిదేవి సంచలన వ్యాఖ్యలు...**

ఈరోజు జరుగుతోంది తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కాదని... కాంగ్రెస్ పార్టీ తల్లి విగ్రహావిష్కరణ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణిదేవి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ తల్లి మన అస్తిత్వం చాటేలా ఉండాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం అలా లేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని పేదరాలిగా రూపొందించారని, అలా ఉండాలని ఎవరూ కోరుకోరన్నారు. శిల్పశాస్త్రం ప్రకారం ఉండాల్సిన లక్షణాలన్నీ కేసీఆర్ హయాంలో రూపొందించిన విగ్రహంలోనే ఉన్నాయన్నారు. బీదరికం ఉట్టిపడేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలా? కోహినూర్ వజ్రం లభించిన ఈ నేలలో తెలంగాణ తల్లికి విగ్రహం ఉండకూడదా? అని ప్రశ్నించారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ పాడిన ఈ నేల తల్లి మెడలో రత్నాలు ఉండవద్దా? అని ప్రశ్నించారు. కేసీఆర్ మీద అక్కసుతో విగ్రహాన్ని మార్చి, బతుకమ్మ లేకుండా తెలంగాణ మహిళా లోకాన్ని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16 వరకు వాయిదా

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీకి వాయిదా పడ్డాయి. అసెంబ్లీ సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సభలో వెల్లడించారు. ఈ విగ్రహావిష్కరణకు అందరూ రావాలంటూ సభాముఖంగా ఆహ్వానం పలికారు.

ఈ సందర్భంగా మంత్రులు, సభ్యులు తమ తమ అభిప్రాయాలను తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ ఎదుట నిరసనకు దిగారు. రంగంలోకి దిగిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం నమూనా అంశంపై వివరణ ఇచ్చారు. విగ్రహం నమూనా మార్పుపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం జరిగింది. పలువురు సభ్యులు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆ తర్వాత ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారికంగా జరుపుకోవాలని సభలో నిర్ణయించారు. అనంతరం సభను 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

## చంద్రబాబు, పవన్‌కు థ్యాంక్స్ చెప్పిన బొత్స

హైదరాబాద్: వైసీపీ హయాంలో నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో చేసిన అభివృద్ధిని కూటమి నాయకులు మరోసారి ప్రజలకు చూపించారని, అందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు. బీచ్ రోడ్డులో గల బొత్స క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నాడు-నేడు ద్వారా స్కూల్స్‌లో మిగతా పనులను పూర్తి చేస్తామని చెబితే బాగుండేదని సూచించారు. ధాన్యం కొనుగోలుపై నాదెండ్ల మనోహర్ పరుచూరి బ్రదర్స్‌లా మాట్లాడటం సరికాదని, వాస్తవాలు మాట్లాడాలి అంటూ హితవు పలికారు.కూటమి ప్రభుత్వం పాలనలో పెంచిన కరెంట్ చార్జీలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విశాఖలో మీడియాతో మాట్లాడారు. వర్షాలు కారణంగా రాష్ట్రంలో పంటలు బాగా దెబ్బతిన్నాయి. రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ఈనెల 13వ తేదీన అన్ని జిల్లాల వ్యాప్తంగా కలెక్టర్లను కలిసి వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. కూటమి నాయకులు ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు చార్జీలు పెంచి, ఆరు స్లబ్స్‌లో చార్జీల భారం ప్రజలపై మోపిందని, పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, ఇప్పుడు ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా ఈనెల 27వ తేదీన ఎస్‌ఈలకు వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కంటైనర్ షిప్‌లో డ్రగ్ ఉందని చెప్పి చివరికి ఏమీ లేదని తేల్చారని, ఇంటర్ పోల్, ఆపరేషన్ గరుడ పేరుతో విచారణ జరిపి ఏమీ లేదన్నారని, వైజాగ్ కేంద్రంగా డ్రగ్స్ రవాణా జరగకపోవడం సంతోషమన్నారు. సీబీఐ విచారణ జరిగిన తీరుపై ప్రధాని, హోంమంత్రికి లేఖలు రాస్తానని, లేనిపోని ఆరోపణల కారణంగా దేశం పరువుపోతుంది కదా అని అన్నారు. టీడీపీ హయాంలో వేసిన సిట్ బహిర్గతం చేయాలని, ఎవరు తప్పు చేస్తే వారి మీద చర్యలు తీసుకోవాలని బొత్స కోరారు.

## ఎమ్మెల్యే శంకర్ చేసిన అనుచిత వాఖ్యలను వెనుకకి తీసుకోవాలి

**అందే మారుతి బాపూజీ**



**మెట్ పల్లి ( మన వెలుగు) డిసెంబర్ 09 :**ఎమ్మెల్యే శంకర్ చేసిన అనుచిత వాఖ్యలను వెనకకు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సేవాదల్ జిల్లా అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ వెలమ సామాజిక వర్గాలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని, ఒక బాధ్యతయుతమైన పదవిలో ఉండి చట్ట సభలో సభ్యుడై ఉండి. ఇలాంటి వాఖ్యలు చేయడం బాధాకరమని, ఇలాంటి తొందర పాటు విమర్శలు చేసి కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు తేవద్దని, కాంగ్రెస్ పార్టీ అంటేనే కుల మత బేధాలు లేని పార్టీ అని, వెలమ కులస్థులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనకకి తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ ను కోరారు. వెలమలపై ఎమ్మెల్యే వాడిన భాష అహంకార పూరితమైందని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో వెలమల పాత్ర కీలకమైందని. వారిని విమర్శించడం మంచిది కాదని. రాజకీయాలు వేరని,కులాలు వేరని, రాజకీయంగా పగలు ప్రతికారాలు ఉంటే రాజకీయంగా ఎదురుకోవాలి తప్ప ఇలాంటి దూషనలు మంచిది కాదని అందే మారుతి బాపూజీ అన్నారు.

## జేఎన్టీయుహెచ్ యూనివర్శిటీలో నూతన జేపీసీ కమిటీ ఏర్పాటు

**-రాష్ట్ర జేపీసీ కమిటీ నూతన చైర్మన్ గా మంద రంజిత్**

**- జేపీసీ రాష్ట్ర కమిటీ నూతన అధ్యక్షులుగా కొత్తూరు పవన్ కుమార్**




**కూకట్పల్లి ( మనవెలుగు )డిసెంబర్ 09 :** హైదరాబాద్ లోని జేఎన్టీయూ యూనివర్శిటీ లో సోమవారం నాడు జరిగిన జేపీసీ కార్యక్రమంలో నూతన జేఎన్టీయుహెచ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ రాష్ట్ర కమిటీ సమావేశానికి మంద రంజిత్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ మేరకు నూతన జేఎన్టీయుహెచ్ జేపీసీ రాష్ట్ర అధ్యక్షులుగా కోత్తూరు పవన్ కుమార్ ఎన్నికయ్యారు.అలాగే జేఎన్టీ యుహెచ్ జేపీసీ రాష్ట్ర చైర్మన్గా మంద రంజిత్ కుమార్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.త్వరలో జేఎన్టీయుహెచ్ యూనివర్శిటీ దాని అనుబంధ కాలేజీల్లో జేపీసీ కమిటీలను ఏర్పాటు చేయడంలో రాష్ట్ర జేపీసీ కమిటీ దృష్టి సారించారు దానితో పాటుగా విద్యార్థుల సమస్య లను ప్రాతినిధ్యం చేసే స్టూడెంట్స్ మేనిఫెస్టో కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు రాష్ట్ర జేపీసీ కమిటీ ఈ సందర్భంగా తెలిపారు. కొనసాగింపుగా విద్యార్థుల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తాయని జేఎన్టీయుహెచ్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర సభ్యులు సోమవారం నాడు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## రుణమాఫీ కాలేదని కలెక్టర్‌కు రైతుల వినతి



**నిర్మల్ ప్రతినిధి( మన వెలుగు ) డిసెంబర్ 09 :**తమకు రుణమాఫీ కాలేదని భైంసా మండలం వాలేగాం గ్రామ రైతులు నిర్మల్ కలెక్టర్ కార్యాలయంలో అధికారు లకు తమ సమస్యను విన్నవించారు.2 లక్షల పైన ఉన్న రుణాలను బ్యాంకుల్లో కట్టినా కూడా తమకు ఇప్పటికీ రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సకాలంలో రుణమాఫీ చేయాలని కోరారు.

### ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి




**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 09 :**ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ లింగమూర్తి పేర్కొన్నారు సోమవారం తాను తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేశారు ప్రజలు ఇబ్బందులు ఉంటే దరఖాస్తు రూపంలో ఇవ్వాలని సూచించారు కార్యాలయంలో ఒక్కో ఆర్జీ వచ్చినట్లు తహసిల్దార్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయ శాఖ అధికారులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర సాధనలో సుష్మ స్వరాజ్ పాత్ర కీలకం



**చిన్నమ్మను విస్మరిస్తే ఎలా**

**అసెంబ్లీలో ముఖ్యమంత్రిని ప్రశ్నించిన ఎమ్మెల్యే పవార్**

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 09 :**నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్ర సాధనలో అప్పటి బిజెపి ప్రతిపక్ష నాయకురాలు సుస్మా స్వరాజ్ పాత్ర అమోఘమని, స్వర్గీయ చిన్నమ్మని విస్మరించడం ఏంటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రశ్నించారు. అసెంబ్లీలో పది సంవత్సరాల కు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసినందుకు ఆయన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లే తెలంగాణ రాలేదని, ఎందరో అమరుల త్యాగమని ఆరోజు ప్రతిపక్ష నాయకురాలు తీర్మానానికి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వ తప్పిదాల వల్లే తెలంగాణ ప్రగతి ఆగిపోయిందని, మళ్లీ అలాంటి తప్పిదాలు చేయొద్దని ప్రభుత్వానికి సూచించారు. నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ విస్మరిస్తూ మాజీ ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వడం సరికాదని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కు, మంత్రులకు సూచించారు. ప్రజా తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, మాజీ ఎమ్మెల్యేలకు నిధులు ఇస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ తల్లి రూపకర్తకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# బాధితులకు సత్వర సేవలందించాలి



**సీసీ కెమెరాలు పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**రాయికల్ పోలీస్ స్టేషన్ కు ఆకస్మికంగా తనిఖీ చేసిన డిస్పి**

జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు ) డిసెంబర్ 09 :పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర సేవలు అందించాలని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ అన్నారు. సోమవారం రాయికల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు డిఎస్పీ.పోలీస్ స్టేషన్ లోని ఫిర్యాదులను, పెండింగ్ కేసులను, నేరాల నమోదు వంటి రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు సహాయ కేంద్రం వద్ద సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. కూడళ్ల వద్ద గంజాయి, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిరంతరం నిర్వహించాలని అన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ సిబ్బంది ఉండే క్వార్టర్స్ పరిశీలించి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి, ఎస్ఐసుదీర్ రావు,సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసులు మీకోసంలో భాగంగా పోలీసుల దుం ధాం



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 09:**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని మేడిగూడ గ్రామంలో అదిలాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇచ్చోడ ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసుల ధూంధాం కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు సైబర్ క్రైమ్, ఆత్మహత్యల నివారణ, వృద్ధ తల్లిదండ్రులను వారి సంతానం రక్షిణ బాధ్యతల గురించి ధూంధాం కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు ధూంధాం కళాకారు లు కిషోర్ స్వామి ఏఎస్ఐ, దైవ శాల ఏఎస్ఐ మరియు భీముడు, శ్రీనివాస్, విట్టల్, ఇచ్చోడ ఏఎస్ఐ జి లక్ష్మి నారాయణ చారి, గ్రామంలోని ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పతాకాలపై విస్తృత ప్రచారం



**నిజామాబాద్ ( మన వెలుగు) డిసెంబర్ 09 :**ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా బాల్కొండ నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ సోమవారం మాట్లాడుతూ ప్రజల సంక్షేమాని కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు మంత్రులు అందరు కూడా కష్ట పడుతూ తెలంగాణను ఉన్నత స్థాయికి చేర్చాలని ప్రతి ఒక్కరూ కష్టపడుతున్నారు అని చెప్పడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్తు, 500 రూపాయల సిలిండర్ సబ్సిడీని మరియు ఆడవారి కోసం ఉచిత బస్సుని అందించడం జరిగింది. దీనితో పాటు రైతులకు రెండు లక్షల లో రుణమాఫీని నిరవధికంగా చేస్తూ ఉన్నారు. ఇదేకాక రైతులకు సన్నబియ్యానికి బోనస్ గా క్వింటాలికి 500 రూపాయలు ఇవ్వడం జరిగింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,మహా లక్ష్మి పథకం 500 కే సిలిండర్ , గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రెండు లక్షల రుణమాఫీ ,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వర్తింపు,50 వెయిలకు పైగా ఉద్యోగాలుఇచ్చారని, సీ.యం. ఆర్. ఎఫ్ నిధులు, రైతులకు 24 గంటల విద్యుత్, రాష్ట్ర వ్యాప్తంగా సమీకృత గురుకులాల్లో భాగంగా బాల్కొండ లో సమీకృత గురుకుల మంజూ రికి ప్రయత్నం, విద్యార్థు లకు కాస్మొటిక్ చార్జీల పెంపు, మహిళ లకు ఋణాల పెంపు,రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు,ప్రతి నియోజక వర్గానికి 3500 నుండి 4000 వెల్స్ ఇందిరమ్మ ఇళ్లు,తదితర సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేస్తున్నారు. ఇదే కాక ప్రతి మండలానికి సుమారు 800 ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.రాబోవు రోజులలో రేషన్ దుకాణాలలో ప్రజలకి సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. రాబోవు రోజులలో బాల్కొండ మండ లానికి సుమారు 5 కోట్ల సీసీ డ్రైన్స్,సిసి రోడ్స్ మిగతా వర్కులకు నిధులు రాబోతుంది. ఇవే కాక చాలా నిధులు రాబోవు రోజులలో ఇస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.

# సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు

**దిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 09 :**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా చేసుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖాన్ మార్కెట్ చైర్మన్ కొమురం సత్యవతి కోటేష్ , మండల ప్రెసిడెంట్ కళ్లెం నారాయణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్రాంతి కిరణ్, మైనార్టీ చైర్మన్ ముస్తఫా, మైనార్టీ మండల చైర్మన్ రషీద్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ పట్ల గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివ , వెంకట్ రెడ్డి , ఆశన్న మాజీ సర్పంచ్ రాజేశ్వర్ విద్యాసాగర్, రమణ, ఫేక్ గౌస్ మధుకర్ వినాయక్, జిల్లా ఐ ఎన్ టి సి కార్యదర్శి మల్లయ్య, జైపాల్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ,పాండురంగ, షేక్ మహబూబ్ , షఫీ , లక్ష్మణ్, సాదిక్ వహీద్ హసేన్ అలీ ప్రవీణ్ కలీం జహీర్ వెంకటరమణారెడ్డి దూదేరాం మార్కెట్ కమిటీ డైరెక్టర్ హుసేన్ ఖాన్ రాథోడ్ సంజీవ్ అన్వర్ నహీం లాండ్గే శివాజీ మిశ్రం రెడ్డి విజయసింగ్ మరి తదిత కార్యకర్తలు పాల్గొనడం జరిగింది




# తెగల కుల సంఘాల ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం




**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 09 :**అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ , గోండ్వానా వన పంచాయతీ, రాయి సెంటర్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు...చట్టబద్ధతలేని లంబాడాలను ఎస్టి హోదా రద్దు చేయాలి,జై నూరు మండల కేంద్రంలో 1970 తర్వాత వలస వచ్చిన మైనార్టీలను వెంటనే తరలించాలి, మేస్త్రం నిలాబాయికి న్యాయం చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసుల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలి, ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలను 9 తేగల ఆదివాసులతో భర్తీ చేయాలి ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదివాసి తెగలిగే అవకాశాలు కల్పించాలి. నా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసి గ్రామాలు ఏజెన్సీ గ్రామాలుగా గుర్తించాలి. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి, ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూములను హక్కు పత్రాలు ఇవ్వాలి, జిల్లా మండల కేంద్రాల్లో ప్రభుత్వ భూములల్లో గుడిసెలు వేసుకుని నివాసముంటున్న ఆదివాసులకు ఇంటి స్థలాలకు పట్టాలు విద్యా వైద్య మౌలిక సౌకర్యాలు కల్పించాలి. పైన తెలిపిన సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని కోరుతున్నాం పరిష్కరించని ఎడల ఏప్రిల్ 10 2025 నుండి ఇంద్రవెల్లి అమరవీరుల పోరాట స్ఫూర్తి తో మరో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

## మహా నగరంలో మాయగాళ్లు.. పచ్చ చెట్లను ఇలా చంపేస్తున్నారు..



న్యూఢిల్లీ: ఆర్థిక రాజధానిలో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. మహా నగర పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో కావాలనే చెట్లను చంపేస్తున్నారు. అదెలా అంటారా..? ఆ చెట్ల బెరడులకు ఇంజక్షన్లు ఇస్తూ ముందుగా ఆ చెట్లను ఎండబెడతారు. అవి ఎండిపోయిన తర్వాత ఆ చెట్లను స్మగ్లర్లు నరికి తీసుకెళ్తుంటారు. ఇందుకు సంబంధించిన ఓ షాకింగ్ వీడియో బయటికి వచ్చింది. ఈ సంఘటన ముంబైని ఆనుకుని ఉన్న థానే జిల్లాలోని నౌపడ ప్రాంతంలో వెలుగులోకి వచ్చింది. చెట్లను నరికి తీసుకెళ్తున్న తతంగం మొత్తం అక్కడి సీసీటీవీల్లో రికార్డయింది.ఆర్థిక రాజధానిలో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. మహా నగర పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో కావాలనే చెట్లను చంపేస్తున్నారు. అదెలా అంటారా..? ఆ చెట్ల బెరడులకు ఇంజక్షన్లు ఇస్తూ ముందుగా ఆ చెట్లను ఎండబెడతారు. అవి ఎండిపోయిన తర్వాత ఆ చెట్లను స్మగ్లర్లు నరికి తీసుకెళ్తుంటారు. ఇందుకు సంబంధించిన ఓ షాకింగ్ వీడియో బయటికి వచ్చింది. ఈ సంఘటన ముంబైని ఆనుకుని ఉన్న థానే జిల్లాలోని నౌపడ ప్రాంతంలో వెలుగులోకి వచ్చింది. చెట్లను నరికి తీసుకెళ్తున్న తతంగం మొత్తం అక్కడి సీసీటీవీల్లో రికార్డయింది.ఈ ఏడాది నవంబర్ 29వ తేదీ రాత్రి రోడ్డు పక్కన స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ వారు నాటిన చెట్లకు గుర్తు తెలియని వ్యక్తి ఇంజక్షన్లు వేశాడు. ఆ వ్యక్తి చెట్లు ఎండిపోవడానికి ఉపయోగపడే ఒక మందును ఇంజక్షన్ ద్వారా ఇస్తూ కనిపించాడు. అలా చేసిన తర్వాత అదే చెట్టు తన పచ్చదనాన్ని కోల్పోయి ఒక్కసారిగా ఎండిపోవడం ప్రారంభించింది. స్థానిక ప్రజలు చెట్లు ఉన్నట్లుండి ఎండిపోవడం వెనక రహస్యం ఏంటో అంతు పట్టక సీసీటీవీని పరిశీలించగా.. నవంబర్ 29న ఎవరో చెట్లకు ఇంజక్షన్ వేసినట్లు కనిపించడం.. ఆపై అవి కొద్ది రోజుల్లోనే ఎండిపోవడం గమనించారు. అసలు దేని కోసం ఇలా చేస్తున్నారు? అసలు వాళ్లు ఎవరు అనే విషయాలపై పోలీసులు విచారణ చేపట్టారు.

## ప్రతి శుక్రవారం ఆమెకు పాము గండం.. ఇప్పటికీ 11సార్లు వెంటాడి కాటువేసింది..



గ్రామంలో శివాలయం నిర్మించారు. విగ్రహాన్ని ప్రతిష్టించారు.. పదే పదే ఆ పరమశివుడికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కానీ పాము మాత్రం తన కూతురిని వెంబడించడం వదలడం లేదని వాపోతున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..
ప్రతి శుక్రవారం ఆమెకు పాము గండం.. ఇప్పటికీ 11సార్లు వెంటాడి కాటువేసింది..
సినిమా కథను తలపించే ఓ విచిత్ర సంఘటన ఉత్తరప్రదేశ్‌లో వెలుగు చూసింది. ఉత్తరప్రదేశ్‌లోని మహోబాలో ఓ ఆశ్చర్యకరమైన ఘటన చోటు చేసుకుంది. ఓ 19 ఏళ్ల యువతిని గత ఐదేళ్లుగా నల్లతాచుపాము వెంటాడుతోంది. ఇప్పటి వరకు ఆమెను పాము కాటువేసింది. తాజాగా మరోమారు యువతి పాము కాటుకు గురైంది. యువతి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆస్పత్రిలో చేర్పించారు. ఈ ఘటన తెలిసిన డాక్టర్లు కూడా షాక్ అవుతున్నారు. ఇలా తరచూ యువతిపై పాము దాడి చేస్తుండటం పట్ల కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు.
పాము దాడి నుంచి తమ కుమార్తెను రక్షించేందుకు కుటుంబ సభ్యులు తాంత్రికులు, భూతవైద్యులకు కూడా చూపించామని బాధిత యువతి కుటుంబ సభ్యులు చెబుతున్నారు. గ్రామంలో శివాలయం నిర్మించారు. విగ్రహాన్ని ప్రతిష్టించారు.. పదే పదే ఆ పరమశివుడికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కానీ పాము మాత్రం తన కూతురిని వెంబడించడం వదలడం లేదని వాపోతున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. 2019లో తొలిసారిగా తమ కూతురిని నల్లతాచుపాము కాటు వేసిందని, అప్పటి నుంచి నేటి వరకు ఆ పాము తమ కూతురిని వెంటాడుతూనే ఉందని చెబుతున్నారు.ఈ సంఘటన జిల్లాలోని చరా□రీ తహసీల్‌లోని పంచంపుర గ్రామంలో జరిగింది. ఈ ప్రాంత నివాసి దల్పత్ తన కుమార్తె రోష్ణిని నిరంతరం నల్లతాచుపాము కాటు వేస్తోందని చెప్పాడు. ఇప్పటి వరకు ఆమెను 11 సార్లు కాటువేసింది. 2019లో తన కూతురు తన పొలంలో పనిచేస్తుండగా, అనుకోకుండా ఆమె ఒక నల్ల తాచు పాము తోకను తొక్కేసింది. దాంతో ఆ పాము రోష్ణిని కాటేసింది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం వైద్యులు రోష్ణిని కాపాడారు. కానీ, ఆ తరువాత కూడా ఆ పాము వరుసగా తనపై దాడి చేస్తూనే ఉందని చెప్పాడు.నల్లతాచు పాము తన కూతురిని ఎప్పుడు, ఎక్కడ కాటేస్తుందోనని వారంతా భయంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నామని చెప్పారు. పాము కాటు నుంచి తప్పించుకునేందుకు గానూ ఆమె తన బంధువుల ఇంటికి వెళ్లినా కూడా పాము ఆమెను వదల్లేదు. ప్రతి శుక్రవారం చూసుకుని పాము తమ కూతురిని కాటువేస్తుందని చెప్పారు. ఈసారి శుక్రవారం మరోసారి పాము కాటేసింది. చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో ఝాన్సీ మెడికల్ కాలేజీకి తరలించారు. ఇప్పటి వరకు నల్లతాచు పాము తన కూతురిని 11 సార్లు కాటేసిందని చెప్పాడు.
అంతేకాదు..జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో కూడా మంచంపై పడివున్న తమ కూతురిని పాము కాటు వేసిందని దల్పత్ చెప్పాడు. ఈ ఘటనలతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు.

## పీఎం కిసాన్ స్కీమ్‌లో రూ.6000 నుంచి రూ.12000కి పెంచనున్నారా?

దేశంలోని ప్రతి రైతుకు పీఎం కిసాన్ సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ పథకం కింద రైతులు ప్రతి ఏడాది రూ.6000 చొప్పున అందుకుంటున్నారు. మూడు విడతల్లో రూ.2000 చొప్పున రైతుల ఖాతాల్లో జమ అవుతోంది. రైతు ప్రతినిధులు బడ్జెట్ (బడ్జెట్ 2025) ముందు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో అనేక ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రితో జరిగిన సంభాషణలో రైతు ప్రతినిధులు చౌకగా దీర్ఘకాలిక రుణాలు అందించాలని, తక్కువ పన్ను విధించాలని, అలాగే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి మొత్తాన్ని రెట్టింపు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతు ప్రతినిధులతో రెండు గంటలపాటు జరిగిన సమావేశంలో వ్యవసాయ రంగంలో అనేక సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో ప్రతిపాదనలపై కూలంకషంగా చర్చించారు. ఆర్థిక ఉపశమనం, మార్కెట్ సంస్కరణలు, వ్యూహాత్మక పెట్టుబడులపై దృష్టి పెట్టాలనేది ఇందులో ప్రధాన డిమాండ్లు. వ్యవసాయ ఉత్పాదకత, రైతు సంక్షేమాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని భారత్ కృషక్ సమాజ్ చైర్మన్ అజయ్ వీర్ జాఖర్ వివరించారు.
సమయంలో ఆర్థిక మంత్రికి చేసిన ప్రధాన డిమాండ్లలో వ్యవసాయ రుణంపై వడ్డీ రేటును 1 శాతానికి తగ్గించడం, పీఎం-కిసాన్ సమ్మాన్ నిధిని సంవత్సరానికి రూ. 6,000 నుండి రూ. 12,000కి పెంచడం వంటివి ఉన్నాయి. కానీ దీనిపై ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు ప్రభుత్వం.

# పార్లమెంటులోకి ఎంపీలు ఎంత నగదు తీసుకెళ్లొచ్చు? రూల్స్ ఏం చెబుతున్నాయంటే..


**న్యూఢిల్లీ:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో సీటు నెంబర్ 222 వద్ద నోట్ల కట్ట దొరకడం దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది.తెలంగాణ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించిన సీటు కావడంతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. రాజ్యసభ ఛైర్మన్ ఆ నోట్ల కట్ట వ్యవహారంపై విచారణకు ఆదేశించినట్టు ప్రకటించగా.. ఆ నోట్ల కట్టకు, తనకు సంబంధం లేదని ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ వివరణ కూడా ఇచ్చారు. విచారణ సంగతెలా ఉన్నా.. పార్లమెంటు ఉభయ సభల్లోకి డబ్బు తీసుకెళ్లవచ్చా.. లేదా? తీసుకెళ్తే ఎంత మొత్తంలో తీసుకెళ్లవచ్చు? ఒకవేళ పరిమితికి మించి తీసుకెళ్తే నేరమా? వంటి ప్రశ్నలెన్నో సామాన్యుడి మదిలో తలెత్తుతున్నాయి. సరిగ్గా గత ఏడాది శీతాకాల సమావేశాల్లో సందర్శకుడిలా వచ్చిన ఓ ఆగంతకుడు విజిటర్స్ గ్యాలరీ నుంచి సభలోకి దూకేసి 'రంగు పొగ'తో కలకలం సృష్టించిన ఘటన కూడా అందరికీ గుర్తుండే ఉంటుంది. ఈ ఘటన తర్వాత విజిటర్ గ్యాలరీ పాసులను జారీ చేసే ప్రక్రియను మరింత కఠినతరం చేయడంతో పాటు పార్లమెంట్ భద్రత బాధ్యతలను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (%జ×ూఖీ%)కు అప్పగించారు. ఇప్పుడు తాజాగా వెలుగుచూసిన 'నోట్ల కట్ట' ఉదంతం తర్వాత ఎలాంటి మార్పులు జరుగుతాయోనన్న చర్చ కూడా మొదలైంది. అయితే ఇప్పటి వరకు పార్లమెంట్ ఉభయ సభల్లోకి ఏమేం తీసుకెళ్లవచ్చు, ఎంత మొత్తంలో తీసుకెళ్లవచ్చు అని చెప్పేందుకు ప్రత్యేక చట్టమేదీ లేకపోయినా, అత్యున్నత సభ గౌరవాన్ని, ప్రతిష్టను కాపాడేలా కొన్ని నిబంధనలు మాత్రం అమలవుతన్నాయి. అవేంటో తెలుసుకుందాం..పార్లమెంట్ సభ్యులు తమ వెంట సభ లోపలికి డబ్బులు తీసుకెళ్లడంపై ఎలాంటి నిషేధం లేదు. అయితే ఆ డబ్బును సభలో ప్రదర్శించడంపై మాత్రం ఆంక్షలు, నిబంధనలు అమలవుతున్నాయి. ఇందుకు 2008లో జరిగిన "ఓటుకు నోటు" వివాదమే కారణం. కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (%ఖూాా%) ప్రభుత్వం అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకుంది. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిన సీపీఐ(ఎం) ఈ కూటమికి మద్దతును ఉపసంహరించుకుంది. దీంతో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టగా.. దాన్నుంచి గట్టెక్కడం కోసం నాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రత్యర్థి క్యాంపు ఎంపీలకు లంచం ఇచ్చి వ్యతిరేకంగా ఓటు వేయకుండా వ్యూహం రచించింది. ఈ ప్రయత్నాన్ని బీజేపీ ఎంపీలు బయటపెడుతూ.. సభలోపలకు నోట్ల కట్టల సంచిని తీసుకొచ్చి సభ జరుగుతుండగానే వాటిని ప్రదర్శించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, రాజకీయ పార్టీల అవినీతి, నేతలు అమ్ముడుపోవడం వంటి పలు అంశాలపై అంతర్జాతీయ స్థాయిలో కథనాలు వెలువడ్డాయి. సభ లోపల జరిగే తంతు దేశ ప్రతిష్టకు భంగం కలిగించకుండా ఉండడం కోసం అప్పటి నుంచి పెద్ద మొత్తంలో డబ్బును సభ లోపలికి తీసుకెళ్లకుండా నిబంధనలు అమల్లోకి తీసుకొచ్చారు.పార్లమెంట్ ప్రాంగణంలో క్యాంటీన్‌తో పాటు కాఫీ బోర్డ్, టీ బోర్డు దుకాణాలు, ఢిల్లీ మిల్క్ స్కీమ్ ఔట్‌లెట్లు, బ్యాంకులు, పోస్టాఫీసులు ఉన్నాయి. అక్కడ కొనుగోళ్లు జరపాలంటే నగదు అవసరం. అందుకే పార్లమెంట్ సభ్యులు ఎంత మొత్తంలోనైనా డబ్బును పార్లమెంటుకు తీసుకెళ్లవచ్చు. దీనిపై ఎలాంటి నిషేధం, ఆంక్షలు లేవు. అయితే, సభ లోపల పెద్ద మొత్తంలో డబ్బును ప్రదర్శించడాన్ని మాత్రం నిషేధించారు. పార్లమెంటు లోపల డబ్బును ఉపయోగించడం లేదా ప్రదర్శించడం సభ గౌరవాన్ని దెబ్బతీస్తుంది కాబట్టి ఈ నిషేధం అమలవుతోంది.





ఎంపీలు తమ విధి నిర్వహణకు అవసరమైన వస్తువులను సభ లోపలకు తీసుకెళ్లవచ్చు. అలాగే నగదు కూడా తీసుకెళ్లవచ్చు. అయితే పర్సు (వ్యాలెట్)లో పట్టినంత మేర తీసుకెళ్లడాన్ని ఎవరూ తప్పుబట్టరు. ఒకవేళ అంతకు మించి తీసుకెళ్లినా సరే.. దాన్ని ప్రదర్శించి సభ పనితీరును ప్రభావితం చేయకుండా ఉంటే చాలు. మహిళా ఎంపీలు హ్యాండ్‌బ్యాగ్‌లు తీసుకెళ్లవచ్చు. కానీ అది వ్యక్తిగత అవసరాలకు మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుంది. వ్యాలెట్లు లేదా చిన్న బ్యాగ్‌లను తీసుకెళ్లడంపై ఎటువంటి పరిమితి లేదు, ఇవి ప్రొసీడింగ్‌లకు ఆటంకం కలిగించవు. వాటితో పాటు ఈ కింది వస్తువులను కూడా సభ లోపలకు తీసుకెళ్లవచ్చు.పత్రాలు: శాసన ప్రయోజనాల కోసం అవసరమైన పత్రాలు, నివేదికలు లేదా బిల్లులు.స్పీచ్ పేపర్: డిబేట్ లేదా డిస్కషన్‌లో పాల్గొనేందుకు సిద్ధం చేసిన స్పీచ్ పేపర్
ఎలక్ట్రానిక్ పరికరాలు: ఎంపీలు ముందస్తు అనుమతి తర్వాత మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లను తమ వెంట తీసుకెళ్లవచ్చు.రిఫ్రెష్‌మెంట్స్: ప్రొసీడింగ్ సమయంలో నీరు, తేలికపాటి స్నాక్స్ (బిస్కెట్లు, చాక్లెట్ల వంటివి).
ఎలాంటివి తీసుకెళ్లకూడదు?
అసభ్యకరమైన లేదా అనుచితమైన అంశాలు: సభకు లేదా దాని కార్యకలాపాలకు అవమానకరంగా భావించే ఏదైనా ఖచ్చితంగా నిషేధించబడింది.
నిరసన మెటీరియల్: నిరసన కోసం ఉపయోగించే ప్లకార్డులు, పోస్టర్లు లేదా బ్యానర్లు వంటి వస్తువులను పార్లమెంటు లోపలికి తీసుకెళ్లకూడదు.
పెద్ద మొత్తంలో నగదు: నగదు కట్టలు, ముఖ్యంగా పెద్ద మొత్తంలో తీసుకెళ్లి ప్రదర్శించడంపై నిషేధం ఉంది.అనధికార ఎలక్ట్రానిక్ పరికరాలు: రికార్డింగ్ లేదా ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీకి ఉపయోగించే పరికరాలను అనుమతి లేకుండా పార్లమెంట్ లోపలకు తీసుకెళ్లకూడదు. అలాగే మొబైల్ ఫోన్లలో ఉంటే కెమెరాను సభ లోపల ఉపయోగించకూడదు.

# మహా కుంభమేళాకు రూ.5 వేల కోట్లు.. 13 వేల ప్రత్యేక రైళ్లు..!



**న్యూఢిల్లీ:** యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు మహా కుంభమేళా నిర్వహించనున్నారు. మహా కుంభమేళాకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాకు దాదాపు 1.5 కోట్ల నుంచి 2 కోట్ల మంది రైళ్ల ద్వారా చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.మీుష్ఠు ఖబఎఎష్ట్ర వీవశ్రీఖ% 2025: మహా కుంభమేళాకు కోట్లాదిగా తరలివచ్చే భక్తుల కోసం యూపీ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. కోట్లాదిగా మహా కుంభమేళాకు తరలివచ్చే యాత్రికుల కోసం భారత రైల్వేశాఖ సన్నద్ధమవుతోంది. యాత్రికుల సౌకర్యార్థం దేశ నలుమూలల నుంచి 3,000 ప్రత్యేక రైళ్లు సహా మొత్తం 13 వేల రైళ్లను నడపనున్నట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు మహా కుంభమేళా నిర్వహించనున్నారు. ఈ కుంభమేళాకు దాదాపు 1.5 కోట్ల నుంచి 2 కోట్ల మంది రైళ్ల ద్వారా ప్రయాగ్‌రాజ్ నగరానికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మేళా సన్నాహాల కోసం భారతీయ రైల్వే శాఖ గత రెండేళ్లలో రూ.5,000 కోట్లకుపైగా ఖర్చు చేసిందని రైల్వే శాఖ మంత్రి తెలిపారు.మహా కుంభమేళా కోసం రైల్వేశాఖ సన్నాహాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదివారంనాడు ప్రయాగ్‌రాజ్‌లో సమీక్షించారు. ప్రయాగ్ రాజ్ జిల్లాలో గంగా నదిపై నిర్మించిన కొత్త బ్రిడ్జ్ (%+ఖఅస్త్రు =ఖఅశ్రీ దీతీఅఎస్త్రవ%)ని పరిశీలించిన ఆయన.. ఈ బ్రిడ్జ్‌ని త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దాదాపు 100 ఏళ్ల తర్వాత ఇక్కడ గంగానదిపై కొత్త బ్రిడ్జ్ నిర్మించినట్లు తెలిపారు. మహా కుంభమేళా సందర్భంగా తొలిసారిగా ప్రయాగ్ రాజ్‌లో మొబైల్ యూటీఎస్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.
శ వ్యాప్తంగా 50 ప్రముఖ నగరాల నుంచి ప్రయాగ్ రాజ్‌కు ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. ప్రతి రోజూ రైళ్ల ద్వారా 20 లక్షల మంది యాత్రికులు ప్రయాగ్ రాజ్ చేరుకుంటారని అంచనావేస్తున్నారు. 9 రైల్వే స్టేషన్ల ద్వారా యాత్రికుల రద్దీని క్రమబద్ధీకరించనున్నారు. ప్రతి రైల్వే స్టేషన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి.. దీన్ని పర్యవేక్షించేందుకు ప్రయాగ్ రాజ్‌లో మాస్టర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నారు.

## మంచు కురుస్తున్న వేళ.. భూతల స్వర్గాన్ని తలపిస్తున్న లోయలు..



కాశ్మీర్ అందాలను ఎంత సేపు చూసినా తనివి తీరదు. ఆ మనోహరమైన ప్రాంతం అపారమైన కళ్లు వేసుకొని చూసేలా ఎంతో చూడముచ్చటగా ఉంటుంది. మామూలుగానే అంత బాగుంటుంది అనుకుంటే.. అలాంటిది భారీ స్థాయిలో తెల్లని మంచు కురుస్తుంటే ఇంకెలా ఉంటుందో ఆలోచించండి. ప్రస్తుతం అక్కడ మంచు వర్షం కురుస్తుంది. ఈ సమయంలో ఆ ప్రాంతంలో మనం కూడా ఉంటే ఎంత బాగుండు అని అనుకోనివారు ఉండరేమో కదా. ఆ చల్లని మంచును, ఆ ప్రకృతి అందాలను ఆస్వాదించాలని ఎందుకు ఉండదు చెప్పండి..!ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలోని మచిల్ సెక్టార్‌లో తెల్లవారుజామున నుంచి మంచు వర్షంలా కురుస్తోంది. కాశ్మీర్‌లో ఈ రాత్రి నుంచి వాతావరణం తడిగా ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. మైదాన ప్రాంతాల్లో వర్షాలు, కొండలపై తేలికపాటి నుంచి మోస్తరు మంచు కురుస్తోంది. జమ్మూకాశ్మీర్‌లో రాబోయే రెండు రోజులు తేలికపాటి వర్షాలతో పాటు మంచు ఇదే విధంగా కురుస్తుందని అంచనా వేశారు. దక్షిణ కాశ్మీర్‌లోని షోపియాన్ మైనస్ 4.5 డిగ్రీల సెల్సియస్ వద్ద స్థిరపడింది. ఇది అత్యంత శీతల ప్రదేశం. మరోవైపు జమ్మూకాశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లో ఉష్ణోగ్రత.. మునుపటి రాత్రి మైనస్ 4.1 డిగ్రీల సెల్సియస్‌తో పోలిస్తే ప్రస్తుతం మెరుగుపడింది. ఇది ఈ సీజన్‌లోనే ఇప్పటివరకు మూడవ అత్యల్పంగా ఉంది.
ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారాలో కూడా ఇదే విధమైన రాత్రి ఉష్ణోగ్రత నమోదైంది. కాశ్మీర్ ముఖ ద్వారమైన ఖాజిగుండ్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 2.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు కాగా.. దక్షిణ కాశ్మీర్‌లోని కోకెర్‌నాగ్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 2.2 డిగ్రీల సెల్సియస్‌గా ఉంది.

## బాబోయ్ ఇవేం కట్నాలు సామీ..! పెళ్లిలో నోట్ల వర్షం కురిపించారు.. ఎన్ని కోట్లో తెలిస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే..



భారతీయ సంప్రదాయాల్లో కొన్ని వివాహాల్లో వరుడి చెప్పులను దొంగిలించి దాచిపెట్టే ఆచారం 'జూటా చురై'లో భాగంగా వధువు బంధువులు వరుడి బావకు రూ.11 లక్షలు బహుమతిగా ఇచ్చారు. పెళ్లి జరిపించన వ్యక్తికి రూ.11 లక్షలు ఇచ్చారు. వివాహాన్ని నిర్వహించిన స్థానిక మసీదుకు రూ.8 లక్షలు అందించారు. ఇంకా..వరుడి కోసం..%భారతదేశంలో పెళ్లిళ్లకే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారు. ఎన్నో పెళ్లిళ్లు కోట్ల రూపాయల వ్యాపారాలుగా మారాయి. ఈ క్రమంలోనే మీరట్‌లో జరిగిన ఓ వివాహానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే, ఈ వీడియో ప్రత్యేకత ఏమిటంటే.. ఇది ముస్లింల వివాహానికి సంబంధించిన వీడియో ఇందులో భారీ మొత్తంలో డబ్బు ముట్టజెబుతున్నట్టుగా కనిపిస్తుంది. వధువు కుటుంబం వరుడికి 2.5 కోట్లు ఇస్తున్నట్లు కనిపిస్తోంది. భారతీయ వివాహాల్లో వరుడి పాదరక్షలను దొంగిలించే ఆచారం 'జూటా చురై'లో భాగంగా వధువు బంధువులు వరుడి బావకు రూ.11 లక్షలు బహుమతిగా ఇచ్చారు. పెళ్లి జరిపించన వ్యక్తికి రూ.11 లక్షలు ఇచ్చారు. వివాహాన్ని నిర్వహించిన స్థానిక మసీదుకు రూ.8 లక్షలు అందించారు.మీరట్‌లోని %చీ౧%-58లోని రిసార్ట్‌లో జరిగిన వివాహ వేడుకకు సంబంధించిన దృశ్యాలు. డబ్బుతో నిండిన సూట్‌కేస్‌లను జనాల గుండా వరుడి కుటుంబానికి పంపించారు. 'రూ.2 కోట్లు ఇస్తున్నారు.. కారు కొనేందుకు రూ.75 లక్షలు ఇస్తున్నారు' అని ఓ వ్యక్తి వీడియోలో చెబుతున్నాడు. దీని తరువాత, మూడు పెద్ద నీలం పెట్టెలు ఇవ్వబడ్డాయి.